## క్లుప్తంగా

### విరాళం అందజేత



విరాళం అందచేస్తున్న దాతలు

ఖమ్మం అర్బన్: నగరంలోని శ్రీ అంకమ్మ శ్రీ మహాలక్ష్మమ్మ శ్రీమద్దిరావమ్మ అమ్మవార్ల నూతన దేవాలయ నిర్మాణానికి బల్లేపల్లి నివాసి మట్టా సతీష్, స్రవంతి దంపతులు రూ.25,116 విరాళంగా శనివారం ఆలయ కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అమ్మ వారి ఆశీస్సులు కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.

### కొనసాగుతున్న ఖురాన్ పఠనం



ఖురాన్ పఠనంలో ముస్లిం మహిళలు

ఖమ్మం మామిళ్లగూడెం: పవిత్ర రంజాన్ మాసంలో ఖురాన్ అవతరించగా ముస్లింలు ఉపవాసాలు పాటిస్తుండడంతో పాటు ఖురాన్ పారాయణం చేస్తున్నారు. ఈ మేరకు శనివారం జమాతే ఇస్లామీ హింద్ మహిళా శాఖ ఆధ్వర్యాన ఖమ్మంలో పారాయణం నిర్వహించగా, అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ మాట్లాడారు. జిల్లాలో వంద చోట్ల సమాతె ఖురాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ శాఖల అధ్యక్షులు అన్జుమ్, హుస్సేనీబీ, ఖాసిమ్ షాహిన్ ఆధ్వర్యాన మహిళలు ఖురాన్ పఠనం చేస్తున్నారని పేర్కొన్నారు.

### ఏప్రిల్1 నుంచి టోర్నమెంట్

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఏప్రిల్ 1 నుంచి స్టార్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలీబాల్, షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ ప్రథమ బహుమతి రూ.12,116లు ద్వితీయ బహుమతి 6,116, వాలీబాల్ ప్రథమ బహుమతి రూ.5,116లు, ద్వితీయ బహుమతి 3,116లు షటిల్ ప్రథమ బహుమతిరూ.5,116 ద్వితీయ బహుమతి 3,116లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు . అన్ని ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు ఈ క్రీడలలో పాల్గొనవచ్చునని పూర్తి వివరాలకు 9177355174, 9652282346, 9553108615, 9014422126 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

### ప్రాంగణ నియామకాల్లో ప్రతిభ

ఖమ్మంరూరల్: హైదరాబాద్‌కు చెందిన ఐటీసీ అకాడమీ ఎద్వేదా శనివారం నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో మండలంలోని పెద తండా ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు ప్రతిభ కనబర్చినట్లు కళాశాల చైర్మన్ కె. నవీన్ తెలిపారు. మొత్తం 20మంది ఉద్యోగాలకు ఎంపికవ్వగా వారిని అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, సంస్థ సీఎంఓ రామ్‌కుమార్, బి.రాజేశ్వరీ, హెచ్ఆర్ టీమ్ లీడర్లు అక్షయ, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

### నగరంలో సినిమాలు

| | |
|---|---|
| తిరుమల | ప్రేమలు |
| వినోద | ప్రేమలు |
| సాయిరాం | యమధీర |
| ఆదిత్య | రజాకార్ |
| శ్రీనివాస | భీమా |
| సుందర్ | హనుమాన్ |

- ఖమ్మం గాంధీచౌక్

### ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

| కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో) | | ఆకుకూరల కట్టలు (రూ.ల్లో) | |
|---|---|---|---|
| టమాట | 20 | బచ్చలికూర | 3 |
| వంకాయ | 20 | | 20 |
| బెండకాయ | 20 | పాలకూర | 3 |
| పచ్చిమిర్చి | 30 | | 20 |
| కాకర | 50 | చుక్కకూర | 3 |
| బీర | 30 | | 20 |
| దొండ | 20 | తోటకూర | 2 |
| పొట్లకాయ | 40 | | 10 |
| నాటు చిక్కుడు | 100 | గోంగూర | 2 |
| గోరుచిక్కుడు | 46 | | 10 |
| క్యాబేజీ | 30 | మెంతికూర | 3 |
| క్యాలీఫ్లవర్ | 20 | | 20 |
| ఆలుగడ్డ | 26 | కొత్తిమీర | 1 |
| చామగడ్డ | 50 | | 30 |
| క్యారెట్ | 36 | పుదీన | 1 |
| క్యాప్సికం | 60 | | 20 |

-ఖమ్మం వ్యవసాయం

రంగులకేళీ హోలీ రానే వచ్చింది. అన్ని మతస్తులు సంప్రదాయ పద్ధతుల్లో వసంతకాలంలో జరుపుకునే పండుగ హోలీ. హోలీ అంటేనే రంగులు, ఈ రంగుల విక్రయాలు మార్కెట్‌లో ప్రారంభమయ్యాయి. వివిధ వర్గాల ప్రజల అభిరుచులకు అనుగుణంగా వివిధ రకాల రంగులను విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో హోలీకి సంబంధించిన రంగులు, వివిధ రకాల వస్తువుల విక్రయాలపై సండే స్పెషల్..

– ఖమ్మంగాంధీచౌక్



# రంగులకేళీకి సిద్ధం..



హోలీ రంగులు, వస్తువులు కొనుగోలు..

**రేపు హోలీ**
- భిన్నమైన రంగుల విక్రయాలు
- పిల్లల కోసం వాటర్ గన్స్
- భిన్న ఆచారాలతో సంబురాలు

సండే స్పెషల్

**రంగుల విక్రయాలు..**

హోలీ సందర్భంగా మార్కెట్‌లో భిన్నమైన రంగుల విక్రయాలు సాగుతున్నాయి వ్యాపారులు ఢిల్లీ, రాజస్తాన్ తదితర ప్రాంతాల నుంచి రంగులను తెప్పించి విక్రయిస్తున్నారు. రంగులతో పాటు వాటర్ కలర్స్‌ను కూడా విక్రయిస్తున్నారు. ఎలాంటి రసాయనాలతో తయారుకాని రంగులను కూడా మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. హెర్బల్ కలర్స్‌గా పిలుచుకునే రంగులను విక్రయిస్తున్నారు. మహిళలు హెర్బల్ కలర్స్‌కు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. వివిధ రంగలతో కూడిన హెర్బల్ కలర్స్ అందుబాటులోకి వచ్చాయి.

**కామదహనంతో వేడుకలు ప్రారంభం...**

ఈ పండుగ ప్రధాన ఘట్టం మండుతున్న హోలీ మంటలు. హిరణ్యాకశ్యపుని చెల్లెలు హోలిక అనే రాక్షసిని దహనానికి సంకేతంగా సాంప్రదాయ పద్ధతిలో భోగిమంటలు వేస్తారు. విజయదశమి రోజున రావణుడి ప్రతిమను దహనం చేసినట్లు ఈ పండుగ రోజున హోలికను దహనం చేస్తారు. కూడళ్లలో కర్రలను కుప్పలుగా వేసి ప్రతిమలను దహనం చేస్తారు. కొందరు సంప్రదాయమైన పూజలను చేసిన తరువాత మంటలకు ప్రదక్షణలు చేస్తారు. ఆ తరువాత లేదా మరసటి రోజు దుల్‌హెండి (రంగులు) జరుపుకుంటారు.

**భిన్న ఆచారాలతో సంబురాలు**

భిన్న మతస్తులు, కులస్తులు పురాతన సాంప్రదాయాల ప్రకారం వారి వారి ఆచారాల్లో ఈ పండుగ సంబురాలను ఆనవాయితీగా జరుపుకుంటున్నారు. మన దగ్గర బంజారా, లెంబాడా కులస్తులు వారి భాషల్లో పాటలు పాడుతూ హోలీ వేడుకలను జరుపుకుంటారు. వారికి ఇష్టమైన వంటలను చేసి సామూహికంగా తింటారు. కొన్ని తండాల్లో ఈ పండగను మూడు రోజుల పాటు జరుపుకుంటారు. ఇక్కడ ఉన్న మరాఠీలు అంతా ఒకచోటకు చేరి దాండియా నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడుపుతారు.

**పిల్లల కోసం ప్రత్యేకం**

పిల్లలే ఎక్కువగా ఈ పండుగలో సంతోషాలను పంచుకుంటారు. పిల్లలు రంగులు చల్లుకునేందుకు భిన్నమైన వస్తువులు అందుబాటులోకి వచ్చాయి. వాటర్ గన్స్, పిస్టల్స్, తదితర వస్తువుల విక్రయాలు మార్కెట్‌లో సాగుతున్నాయి. రూ. 20లు మొదలు రూ. 400 వరకు ధర ఉన్న వాటర్ గన్స్ విక్రయాలు జరుగుతున్నాయి. వాటితో పాటు తోటల్లో పురుగుమందులు పిచికారీ చేసే విధంగా స్ప్రెయర్ విధానంతో ఉన్న వాటర్ పిచికారీలు కూడా నూతనంగా మార్కెట్‌లో విక్రయాలు జరుగుతున్నాయి. చిన్న పిల్లలకు వీపుకు పుస్తకాల సంచి తగిలించినట్లు స్ప్రేయర్‌ను తగిలిస్తే వాటితో రంగులు చల్లవచ్చు.



దుకాణంలో వివిధ రకాల హోలీ గన్స్

**ప్రత్యేక ఈవెంట్లు**

హోలీ సంబురాలను జరుపుకునేందుకు అంతా సిద్ధమయ్యారు. ఖమ్మం నగరంలోని పలు ప్రాంతాల్లో హోలీ ఈవెంట్స్ పేరిట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి హాజరయ్యే వారికి రుసుమును కూడా నిర్ణయించారు. పిల్లల కోసం ప్రత్యేకంగా ఈ ఈవెంట్స్‌ను ఏర్పాటు చేశారు. చిన్న పిల్లలకు రూ.180లు కాగా, 12 ఏళ్లకు పైబడి ఉన్న వారికి రూ. 400ల వరకు ఫీజు పెట్టారు. డీజే సాంగ్స్, రంగులతో హోలీ సంబురాలు, టమాటా బాత్ తదితర కార్యక్రమాలను నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేశారు. వీటితో పాటు వివిధ రకాల ఆహారాన్ని కూడా అందిచే విధంగా నిర్ణయించారు.

**స్నేహితులతో కలిసి హోలీ**



హోలీ అంటే మహా సరదా.. వివిధ ప్రాంతాల్లో ఉన్న స్నేహితులు తప్పక హోలీ రోజున గ్రామంలో కలుసుకుంటాం. రంగులు చల్లుకొని సంతోషాలను పంచుకుంటాం. చెరువులో సరదాగా స్నానాలు చేసి, సామూహికంగా భోజనాలు చేస్తాం

- ఆత్మకూరి రాము, రఘునాథపాలెం

**హెర్బల్ కలర్స్‌తో..**



హెర్బల్‌తో తయారు చేసిన కలర్స్‌తో హోలీ జరుపుకుంటాం. రసాయనాలతో కూడిన రంగులతో జుట్టు రాలే ప్రమాదం ఉందని, అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉందని భావించి హోలీ సరదాల్లో హెర్బల్ కలర్స్‌ను వినియోగిస్తున్నాం.

- ప్రియాంక, ఖమ్మం

**వాటర్ గన్ కొన్నా**



హోలీకి వాటర్ గన్ కొన్నాను. రూ. 350లు అయ్యింది. స్నేహితులం అంతా కలిసి రంగులు చల్లుకుంటూ ఎంజాయ్ చేస్తాం. కలర్ వాటర్ గన్స్‌తో చల్లుకుంటాం. హోలీ పండుగ అంటే నాకు బాగా ఇష్టం.

- కుషల్, ఖమ్మం

**ఆదివారం ఉదయం నుంచి పౌర్ణమి**



ప్రతి పండుగకు వచ్చిన సందేహమే హోలీ పండుగకు కూడా వచ్చింది. ఆదివారం ఉదయం 9:30 గంటలకు పౌర్ణమి తిథి ప్రారంభమై సోమవారం ఉదయం 11 వరకు ఉంటుంది. రాత్రి పౌర్ణమి ఆధారంగా ఆదివారం హోలీ పౌర్ణమి జరుపుకోవాలి.

- దాములూరి శివాని, జ్యోతిష్య మహిళా రత్న

### నేటి సమాచారం..

**విద్యుత్ సరఫరాకు అంతరాయం**

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని 11 కేవీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఫీడర్ పరిధిలో హెచ్‌టీ లైన్ పనుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-1 ఏడీఈ నాగార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఫీడరు పరిధిలోని బాలాజీనగర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

**సప్తకళల సమ్మేళనం**

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు 'సప్త కళల సమ్మేళనం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పార్థవిక అండ్ పండు ఎంటర్‌టైన్‌మెంట్ నిర్వాహకులు ఫైర్ రవి శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా పలు ప్రదర్శనలు ఉంటాయని కళాకారులు, కళాపోషకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**విదేశీ విద్యపై అవగాహన**

ఖమ్మం సహకారనగర్: విదేశాల్లో చదువుకోవాలనుకునే వారికి గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఎస్ పార్క్ హోటల్‌లో విదేశీ విద్యపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ బొంగరాల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో చదవాలనుకునే వారికి సువర్ణ అవకాశమని, ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారు సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7055727272 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

### వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నేలకొండపల్లి: పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన ఘటన మండలంలోని గువ్వలగూడెంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. గువ్వలగూడెం గ్రామానికి చెందిన రోశయ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కొద్దిసేపటికి కుటుంబ సభ్యులు గుర్తించి నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి



కారు తనిఖీ చేస్తున్న అధికారి వేణుమనోహర్

నేలకొండపల్లి: చెక్‌పోస్టు నుంచి ఏ ఒక్క వావానం కూడ తప్పించుకోవటానికి వీలు లేదని ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాల్సిందేనని పాలేరు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి డాక్టర్. జీ.వేణుమనోహర్ ఆదేశించారు. మండలంలోని జిల్లా సరిహద్దు గ్రామమైన పైనంపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాహనాలను స్వయంగా ఆయనే సోదా చేశారు. ఆర్టీసీ బస్సులో కూడ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎన్నికల నియామావళిని ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పలువురు చెక్‌పోస్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గౌడసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసరావు



ఖమ్మం అర్బన్: తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కుమిలి శ్రీనివాసరావు గౌడ్‌ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌గౌడ్ ఉత్తర్వులు అందించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో శ్రీనివాసరావు గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, గోపా అధ్యక్షులు గుడి 1నివాస్ గౌడ్, సంపటి వెంకటేశ్వర్లు, వీరమళ్ల భాస్కర్ గౌడ్, వల్లంకొండ భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### 'ఉపాధి' కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

ఖమ్మంరూరల్: ఉపాధిహామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస మౌలిక వసతులు కల్పించాలని బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని గొల్లగూడెంలో జరుగుతున్న ఉపాధి పనుల ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... టెంట్లు ఏర్పాటుచేయాలని, కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అదే విధంగా రాబోయే ఎండలను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో కూలీలకు రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు, బాబు, ఉప్పలయ్య, వెంకటరమణ, సారిక శ్రీను, రవి, లక్ష్మణ్, రమేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

### పోషణ్ పక్వాడా..



చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

రఘునాథపాలెం: మండల కేంద్రంలోని రైతువేదికలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సామూహిక అన్నప్రసాన, అక్షరాభ్యాసం, సీమంతాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లూథర్ విల్సన్ అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### శిలువ యాత్ర

రఘునాథపాలెం: మండలంలోని బూడిదంపాడు గ్రామం నుంచి కరుణగిరి పుణ్యక్షేత్రం వరకు శనివారం శిలువ యాత్రను నిర్వహించారు. రెవరెండ్ ఫాదర్ సురేష్ ఆధ్వర్యంలో 25కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించగా సుమారు 700మంది భక్తులు పాదయాత్రలో పాల్గొని ప్రార్థనలు చేశారు.



ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

### ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేఎంసీ మేయర్, పాఠశాల యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల వార్షికోత్సవం స్థానిక సప్తపది ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎంసీ మేయర్ పునుకొల్లు నీరజ, ఫేమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు, పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కాంతారావు, విద్యావేత్త నాగప్రవీణలు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తల్లిదండ్రులకు గ్రాండ్ పేరెంట్స్‌కు నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కవి ప్రసేస్, అధ్యాపకబృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కేబుల్ బ్రిడ్జి అలైన్‌మెంట్ మార్చాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం కాల్వొడ్డు సమీపంలో మున్నేరుపై నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి అలైన్‌మెంట్‌ను పరిశీలించి మార్చాలని హిందూ శ్మశాన వాటికల నిర్వాహణ కమిటీ కార్యదర్శి, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఆర్.ఏ.పద్మనాభం శనివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావును లేఖ ద్వారా కోరారు. ప్రస్తుతం కేబుల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలు హిందూ శ్మశాన వాటిక వైపు నుంచి వెళ్లే విధంగా ఉన్నాయని, ఇలా నిర్మాణం జరిగితే స్థల సేకరణతో పాటు పలు సమస్యలు తలెత్తుతాయని సూచించారు. ఈ సమస్యలను పరిశీలించి బ్రిడ్జి నిర్మాణ అలైన్‌మెంట్‌ను మార్చాలని కోరారు.

### చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ఖమ్మంరూరల్: దిశా ప్రొటెక్షన్ ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ బీవీ.వెంకటేశ్వరరాజు జన్మదినం సందర్భంగా మండలంలోని కరుణగిరిలోని వృద్ధాశ్రమంలో శనివారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో దిశా ప్రొటెక్షన్ వైస్ ప్రెసిడెంట్ పమ్మి అనిత, సెక్రటరీ సుశీల, మండలాధ్యక్షుడు సుందరి, బాలాజీ సేవా సమితి అధ్యక్షురాలు లక్ష్మివెంకటరమణ, జ్యోతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎండల్లో జాగ్రత్తలు తప్పనిసరి



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న డీఎం శ్రీనివాస్

ఖమ్మం మామిళ్లగూడెం: ఉష్ణోగ్రత తీవ్రత పెరుగుతున్న క్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం డీఎం బి.శ్రీనివాస్ కోరారు. శనివారం ఖమ్మం డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ.. ఉష్ణోగ్రతలకు కాస్త ఉపశమనంగా మజ్జిగ ప్యాకెట్లు పాత, కొత్త బస్టాండ్లలో ఎంక్వైరీ వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ విజయలక్ష్మి, సీఐ రామిశెట్టి రామయ్య, ఏఎస్సై సాంబయ్య, డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న పారాయణం



పూజలు చేస్తున్న భక్తులు

నేలకొండపల్లి: స్థానిక రామదాసు ధ్యాన మందిరంలో హైద్రాబాద్‌కు చెందిన భక్త బృందం ఆధ్వర్యంలో శనివారం విష్ణు సహస్రనామ స్తోత్రం, పారాయణం నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో...భక్తరామదాసు కీర్తనల నడుమ రామదాసు ధ్యాన మందిరం మారుమోగింది. ఈ సందర్భంగా అర్చకులు సౌమిత్రి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

### సన్మానం

కామేపల్లి: కామేపల్లి పీఏసీఎస్ వైస్ చైర్మన్‌గా ఎన్నికైనా గుజ్జర్లపూడి రాంబాబుని మండల కాంగ్రెస్ నాయకులు శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, కొమ్మినేపల్లి మత్స్య సహకార సంఘ అధ్యక్షుడు మేకల మల్లిఖార్జున్‌రావు, బానోత్ నరసింహనాయక్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు చల్లా మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, బత్తుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## భగత్‌సింగ్ ఆశయ సాధనకు ఉద్యమించాలి

ఖమ్మంమయూరిసెంటర్: భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఆశయాల సాధనకు ఉద్యమించాలని పలువురు వక్తలు అన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బందారు రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, నాయకులు రాజు, వినోద్, వీరేందర్, వెంకటలక్ష్మి, రాగిణి, నవ్య తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలకేంద్రంలోని రావెళ్ల భవన్‌లో భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు రాసాల నవీన్, చింతలపాటి భాస్కర్, తిరపతిరావు, నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మధు, మురళీ, నరసింహారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కామేపల్లి: భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యోగ, ఉపాధి కోసం పోరాడుదామని పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వి రాకేష్ అన్నారు. మండలంలోని ముచ్చర్లలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తిరుమలాయపాలెం: మండలకేంద్రంలో డీవైఎఫ్ఐ,



ఖమ్మంమయూరిసెంటర్: నివాళులర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్‌ల ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు, డీవైఎఫ్ఐ మండలాధ్యక్షుడు దాసరి మహేందర్, సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, వెంకటేష్, నాగేశ్వరరావు దాసరి కళ్యాణ్, రాజేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని బచ్చోడులో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ నాయకులు వీరస్వామి, రమణ, శ్రీకాంత్, యాకయ్య, రాంబాబు, వీరయ్య, అశోక్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



నేలకొండపల్లిలో..



తిరుమలాయపాలెంలో..

## పాఠశాలల్లో హోలీ సంబురాలు




సర్వజ్ఞ పాఠశాలలో రంగులతో చిన్నారులు




రెజొనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో..

ఖమ్మం సహకారనగర్: నగరంలోని పలు ప్రైవేటు పాఠశాలల్లో హోలీ పండుగను పురస్కరించుకొని సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల యజమాన్యాలు విద్యార్థులకు హోలీ శుభాకాంక్షలు తెలిపి పండుగ ప్రాధాన్యతను గొప్పతనాన్ని తెలియచేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు రంగులు చల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు.